సమాధానములు - విజేతలు

Solutions & Winners

పద'చదరంగం' సమాధానములు - చెక్'ఆటకట్టు'

1 వ	ల్మీ	2 క	3 ము	*	4 లు	రు	5 త
ర	*	6 డి	క్కు	చి	ము	*	ప
7 ద	8 మ	యం	తి	*	9 గ	10 ప	తి
11 రా	గి	*	12 మ్మ	13 ని	జ	14 గ	*
15 జ	భం	16 న	న	జ	*	17 టి	18 తా
స్వా	*	ఖా	*	19 తా	20 ర	క	లు
21 మి	22 ధ్యా	వా	23 దం	*	24 మ	ల	మ
*	25 నం	ద	క	ము	*	26 లు	ర

పద'చదరంగం' విజేతలు

ఈసారి పదచదరంగంలో వరదరాజస్వామి (1 నిలువు) సమాధానము చాలమంది తప్పు చేసారు.

తప్పులు లేకుండా సమాధానములు పంపినవారు: 1. శొంఠి శారద, కాకినాడ.

సమాధానములు పంపిన వారందరికి సంఘమిత్ర శుభాకాంక్షలు. పదచదరంగమును కూర్చి పంపిన మిత్రులకు ధన్యవాదములు.

సమస్యల'తో<u>రణం</u>' - సమాధానములు

1) నీరు 20^0F.

నీరు 20 వద్ద ఘనీభవించే ఉష్ణోగ్రత కన్నా తక్కువ ఉష్ణోగ్రత కావడమువలన నీరు గడ్డ కడుతుంది. మిగిలిన పదార్థములన్నీ ద్రవస్థితినే కలిగి ఉంటాయి.

2) **భూమి - 2 x మడిచిన భాగము పొడవు : భూమి.**



ప్రక్క చూపిన విధముగా త్రిభుజముయొక్క భూమి, ఎత్తులు వరుసగా 'a' మరియు 'b' అనుకుందాము. మడిచిని తరువాత త్రిభుజముయొక్క భూమి 'c' అనుకుందాము.

మొదట త్రిభుజ వైశాల్యము = ½ ab

మడతపెట్టిన త్రిభుజవైశాల్యము = ½ bc

నీలి రంగులోనున్న భాగము వైశాల్యము = మొత్తం త్రిభుజ వైశాల్యము - 2 x మడతపెట్టిన త్రిభుజ వైశాల్యము.

నీలి రంగులోనున్న భాగము వైశాల్యము = ½ ab – 2 x ½ bc = ½ b(a - 2c)

కావున, నీలిరంగులోనున్న భాగము వైశాల్యమునకు మరియు మొత్తము త్రిభుజవైశాల్యమునకు గల నిష్పత్తి = ½ b(a - 2c) : ½ ab = a - 2c : a = భూమి - 2 x మడిచిన భాగము పొడవు : భూమి.

3) 3 మీటర్లు.

కళాకారిని అలంకరించుకునే దర్పణమునకు 2 మీటర్ల ముందు నిలబడి ఉన్నది. రెండవ దర్పణము తలలోని పూలను సవరించుకోడానికి పనికి వస్తుంది. కావున పువ్వుల ప్రతిబింభము అలంకరించుకునే దర్పణానికి 3 మీటర్ల దూరములో ఏర్పడుతుంది.



4) దొంగ 3360 విధములలో 1 - సంభావ్యతను కలిగిఉన్నాడు.

ఇచ్చిన బొమ్మలో తాళపు కప్పలో ఉపయోగించడానికి 16 అక్షరములున్నవి. కప్పను తెరచుటకు మూడు వేరు అక్షరములను ఉపయోగించవలెను కావున, మొదటి స్థానము 16 విధములుగాను, రెండవ స్థానము 15 విధములుగాను, మూడవ స్థానము 14 విధములుగాను నింపవచ్చు. ఈ విధముగా దొంగ సరియైన సంఖ్యను ఊహించడానికి సంభావ్యత 16 x15 x14 = 3360 లో 1 గా ఉంది.

సమస్యల'తోరణం' - విజేతలు :

1. టి. అనూప్, తూర్పు గోదావరి జిల్లా.   2. వాసంతి మాఘపు, కాలిఫోర్నియా.

చెప్పుకోండి చూద్దాం! - ఇదిగో మేమే చెప్పేస్తున్నాం!!

1. **రైన్‌డీర్ సరస్సు** కెనడా పశ్చిమ దిశలో హిమానీ నదాలతో ఏర్పడ్డ సరస్సు.

2. **'బిట్వీన్ హోప్ అండ్ హిస్టరీ'** ను అమెరికా సంయుక్త రాష్ట్రాలకు మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్ వ్రాసారు.

3. రెండు సమతల దర్పణాలను సమాంతరముగా ఒకదానికి ఎదురుగా ఇంకొకటి ఉండేటట్లు అమర్చితే, వాటి మధ్య అనంతమైన ప్రతిబింభములు ఏర్పడతాయి.

4. థైరాయిడ్ గ్రంధి, మన శరీరము శక్తిని ఎంత త్వరితముగా వినియోగిస్తుందో - దానిని నియంత్రిస్తుంది. మాంసకృత్తులను తయారుచేస్తూ, మిగిలిన హార్మోనుల విషయములో ఎంత సున్నితముగా ఉండాలో నియంత్రిస్తుంది. ఈ గ్రంధి కావలసిన దానికన్నా ఎక్కువగాని, తక్కువగాని స్రవించడమువలన ఎన్నో ఇబ్బందులు కలుగుతాయి. ఈ గ్రంధి మెడకు ముందు భాగములో ఉంటుంది. ఇది మన శరీరమునకు కావలసిన హార్మోనులను ఉత్పత్తి చేస్తూ, మన శరీర తత్వాన్ని క్రమబద్ధం చేస్తుంది.

5. మెక్సికో దేశ రాజధాని మెక్సికో నగరము.

6. మానవ శరీరములో సగటున 5 లీటర్ల రక్తముంటుంది.

7. ఒక మైలు 5280 అడుగులకు సమానము. ఒక అడుగు 12 అంగుళాలకు సమానము. కావున, ఒక మైలుకు 5280 x 12=63360 అంగుళములు.

8. 17 ఎలక్ట్రానులు కలిగిన మూలకము క్లోరిన్ (సంకేతము **Cl**).

9. **చరకుడు** ప్రాచీన భారతదేశములో వైద్య విజ్ఞాన ప్రముఖుడు. ఆయుర్వేద విజ్ఞానానికి ఆద్యుడు. చరక సంహితను అందించిన ప్రముఖుడు.

10. '**ఎపిగ్లాటిస్**' అనేది గొంతులో ఉండే ఒక అమరిక. మనము తినే ఆహారము జీర్ణకోశమును చేరే ద్వారమునకు, మనము పీల్చే గాలిని ఊపిరితిత్తులకు కొనిపోయే ద్వారమునకు నడుమ ఉండి, మనము ఆహారము తీసికొన్నప్పుడు అది ప్రాణ వాయువుని కొనిపోయే వాహికలోనికి పోకుండా దానికి మూతగా, గాలిని పీల్చే సమయములో అన్నవాహికకు మూతగా పనిచేస్తూ, మనకు ఎంతో ఉపయోగపడుతుంది.

చెప్పుకోండి చూద్దాం! - విజేతలు :

1. వాసంతి మాఘపు, కాలిఫోర్నియా.

మీ స్నేహితులను ఆశ్చర్యములో ముంచెత్తుదామనుకుంటున్నారా?
ప్రయత్నించండి మరి!

1. వారిని 3 అంకెల సంఖ్యనొకదానిని వ్రాసుకోమనండి.
2. దానిని 13 చేత గుణించమని చెప్పండి.
3. వచ్చిన సంఖ్యను మరలా 7 చేత గుణించమని చెప్పండి.
4. ఇప్పుడు ఆ వచ్చిన సంఖ్యను చెప్పమనండి.

అతను ఎంచుకున్న 3 అంకెల సంఖ్యను అతను ఆశ్చర్యపోయే విధముగా మీరు త్వరగా చెప్పవచ్చు. ఎలా? క్రింద చదవండి.

అతను చెప్పిన సంఖ్యను 11 చే గుణించి, వచ్చిన 6 అంకెల సంఖ్యలో ఎడమ మూడు గాని, కుడి ప్రక్క మూడు గాని అంకెలతో ఏర్పడే సంఖ్యను చెప్తే సరి. ఉదాహరణకు మీ స్నేహితుడు చెప్పిన సంఖ్య 11193 అనుకోండి. సులువుగా 11 చేత గుణించడానికి క్రింది పద్ధతిని గమనించండి. కుడి ప్రక్కనుండి మొదలుపెట్టి, మొదట 3 ను వ్రాయండి. తరువాత 9ని 3 కు కలపండి. వచ్చిన 12లో 2 ను 3 కు ఎడమప్రక్కవ్రాయండి. 1 స్థాని. తరువాత 1ని 9 కి కలిపి, 1 స్థానిని కలిపితే వచ్చిన 11లో 1 ని 2కు ఎడమప్రక్కగా వ్రాసి, 1 మరలా స్థానిగా గుర్తుంచుకోవాలి. ఈ విధముగా కొనసాగిస్తే 11193 మరియు 11 ల లబ్ధము 123123 వస్తుంది. ఇక్కడ మొత్తం గుణకారము చేయనవసరం లేదు. కుడిప్రక్క 3 అంకెలను కనుగొంటే చాలు.



***